ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.06.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 52వ జీ-7 శిఖరాగ్ర సదస్సు ఈ రోజు ఫ్రాన్స్ లో ప్రారంభమవుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఔట్ రిచ్ సదస్సుల్లో పాల్గొంటారు.

2. మన దేశంలో సరిపడా ఆహార నిల్వలు ఉన్నాయని, కొరత ఏర్పడే ప్రసక్తే లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.

3. దేశంలో అనేక చోట్ల నైరుతి ఋతు పవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలియచేసింది.

4. ఐసీసీ మహిళల T20 వరల్డ్ కప్ గ్రూప్-ఏ ప్రారంభ మ్యాచ్ లో భారత్ పాకిస్తాన్ ను 64 పరుగుల తేడాతో ఓడించింది.

-----------------------------------

## G7 SUMMIT

ఫ్రాన్స్ నగరం ఎవియాన్ ఈ రోజు నుండి ప్రారంభం కానున్న 52వ జీ7 సదస్సుకు సర్వం సిద్ధమైంది. ఈ సమావేశం ఒక గొప్ప సానుకూల పరిణామంతో ప్రారంభమవుతోంది; అమెరికా ఇరాన్ దేశాలు తమ మధ్య 107 రోజుల పాటు జరిగిన యుద్ధానికి ముగింపు పలుకుతూ ఒక ఒప్పందాన్ని ఖరారు చేసుకున్నాయి. అలాగే ప్రపంచ చమురు సరఫరాలో ఐదో వంతు రవాణాకు ఉపయోగపడే కీలకమైన జలమార్గం 'స్ట్రైయిట్ ఆఫ్ హోర్ముజ్' ను తిరిగి తెరిచాయి. ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ ఇటలీతో సహా జీ7 దేశాల నేతలు ఈ పరిణామాన్ని స్వాగతించారు.

ఎటువంటి షరతులు  పరిమితులు లేని నౌకాయాన స్వేచ్ఛతో స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్‌ను అత్యవసరంగా తిరిగి తెరవడం ఎంతో అవసరమని ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ  ఇటలీ దేశాల నేతలు ఒక ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు.

మరోవైపు, బుధవారం వరకు కొనసాగే ఈ జీ7 సదస్సు కోసం ఎవియాన్ నగరంతో పాటు జెనీవా  లేక్ జెనీవా ప్రాంతాలను ఒక అభేద్యమైన భద్రతా కోటగా మార్చారు. సదస్సు జరిగే వేదిక చుట్టూ ఉన్న మొత్తం ప్రాంతాన్ని రెడ్  బ్లూ జోన్‌లుగా విభజించారు, అలాగే క్యూఆర్-కోడ్ ఆధారిత పాస్‌ల ద్వారా మాత్రమే ప్రవేశాన్ని నియంత్రిస్తున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఈ రోజు కాసేపట్లో జీ7 సభ్య దేశాలైన అమెరికా, బ్రిటన్, కెనడా, జర్మనీ, ఇటలీ, జపాన్ దేశాల నేతలతో పాటు యూరోపియన్ కౌన్సిల్  యూరోపియన్ కమిషన్ అధ్యక్షులకు అధికారికంగా స్వాగతం పలకనున్నారు. ఈ సదస్సుకు భారతదేశం, బ్రెజిల్, దక్షిణ కొరియా, కెన్యా  ఈజిప్ట్ దేశాలను భాగస్వామ్య దేశాలుగా ఆహ్వానించారు. వీటితో పాటు ఉక్రెయిన్, ఖతార్  యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకు కూడా ఆహ్వానం అందింది.

ఫ్రాన్స్ అధ్యక్షతన జరుగుతున్న ఈ జీ7 సదస్సు ప్రస్తుత సంవత్సరానికి కొన్ని కీలక ప్రాధాన్యతలను ఎంచుకుంది. మితిమీరిన స్థూల ఆర్థిక అసమతుల్యతలను తగ్గించడం, సమతుల్య వృద్ధిని పెంపొందించడం  అంతర్జాతీయ భాగస్వామ్యాలను పునరుద్ధరించడం ఇందులో ఉన్నాయి. వీటితో పాటు కీలకమైన ఖనిజాల value chains పటిష్టతను బలోపేతం చేయడం, ఆన్‌లైన్‌లో మైనర్ల (పిల్లల) రక్షణ  ప్రధాన భౌగోళిక రాజకీయ సంక్షోభాల పరిష్కారంపై కూడా చర్చలు జరగనున్నాయి. ఈ సదస్సులో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఎవియాన్ చేరుకోనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి ఈ నగరంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది, ఇది భారతదేశానికే కాకుండా మొత్తం గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల)కు కీలకమైన అంశాలపై ప్రపంచ నేతలతో చర్చించడానికి ప్రధానమంత్రి

నరేంద్ర మోదీకి ఒక ముఖ్యమైన వేదికను అందిస్తుంది. జీ7 సదస్సులో భారతదేశం పాల్గొనడం ఇది 13వ సారి కాగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా 7వ సారి ఈ సదస్సుకు హాజరవుతున్నారు. జీ7 సదస్సులలో భారతదేశం క్రమం తప్పకుండా పాల్గొనడం అనేది శాంతి, భద్రత, అభివృద్ధి పర్యావరణ స్థిరత్వానికి సంబంధించిన అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించడంలో దేశం పోషిస్తున్న పాత్రకు అందిస్తున్న సహకారానికి లభిస్తున్న అంతర్జాతీయ గుర్తింపును ప్రతిబింబిస్తుంది.

**NSD**

-------------------------------

**PM – Slovakia**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావాలో ఆ దేశ ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోతో చర్చలు జరపనున్నారు. స్లోవాక్ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినితో కూడా సమావేశం కానున్నారు. ఫ్రాన్స్‌లోని నీస్ నగర పర్యటన తొలి విడతను ముగించుకున్న అనంతరం, ప్రధానమంత్రి మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం నిన్న రాత్రి బ్రాటిస్లావా చేరుకున్నారు. ఈ పర్యటన భారత్-స్లోవేకియా సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇరు దేశాల మధ్య కొత్త సహకార మార్గాలను అన్వేషించడానికి ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తుందని మోదీ అన్నారు. స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోలతో జరగబోయే సమావేశాల కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు మోదీ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. 1993లో స్లోవేకియాకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రధాని ఆ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి. గత ఏడాది ఏప్రిల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్లోవేకియాలో జరిపిన అధికారిక పర్యటన, అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలో 'AI ఇంపాక్ట్ సమ్మిట్' కోసం స్లోవాక్ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని భారతదేశాన్ని సందర్శించిన నేపథ్యంలో మోదీ ఈ పర్యటన చేపట్టారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆటోమొబైల్ రైల్వే తయారీ రంగాలతో సహా వివిధ రంగాలలో స్లోవేకియాతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భారతదేశానికి ఉన్న నిబద్ధతను ఈ పర్యటన పునరుద్ఘాటిస్తుంది. బ్రాటిస్లావా చేరుకున్న

వెంటనే మోదీకి ఘనస్వాగతం లభించిందని, సాంప్రదాయ స్లోవాక్ ఆతిథ్యం ఇచ్చారని ఆకాశవాణి ప్రతినిధి తెలియచేశారు. నిన్న రాత్రి బ్రాటిస్లావా చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్లోవాక్ విదేశాంగ మంత్రి జురాజ్ బ్లానార్ స్వాగతం పలికారు. బ్రాటిస్లావాలో మోదీకి భారతీయ ప్రవాసులు స్వాగతం పలికారు. ప్రధానమంత్రి రాక సందర్భంగా లూచ్నికా ఎన్‌సెంబుల్‌కు చెందిన స్లోవాక్ సంగీతకారులు 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. నరేంద్ర మోదీకి ఈ రోజు అధికారిక స్వాగత వేడుక నిర్వహించనున్నారు.

**NSD**

--------------------------------

**SITHARAMAN-FOOD GRAINS**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దేశంలో తగినంత మొత్తంలో ఆహార ధాన్యాల బఫర్ స్టాక్ (నిల్వలు) ఉందని, 'ఎల్ నినో' పరిస్థితుల ప్రభావం ఉన్నప్పటికీ దేశంలో ఆహార కొరత ఏర్పడే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్'లో ఆర్థిక మంత్రి మాట్లాడుతూ.. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఖరీఫ్ పంట కాలానికి సరిపడా మొత్తంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. అలాగే రాబోయే రబీ సీజన్‌కు అవసరమైన ఎరువుల సరఫరా ఈ ఏడాది నవంబర్ నుండి ప్రారంభమవుతుందని నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా సమాచారం అందించారు.

**S/B- NIRMALA SITHRAMAN**

**NSD**

--------------------------------

**SC-RAM MANDIR DONATIONS**

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయానికి వచ్చిన విరాళాలు, కానుకల దుర్వినియోగంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఒక వినతి పత్రం దాఖలైంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

సూర్య కాంత్‌ను ఉద్దేశించి, అడ్వకేట్-ఆన్-రికార్డ్ అనూప్ ప్రకాష్ అవస్థి ఈ వినతి పత్రాన్ని దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వంటి ప్రముఖ దర్యాప్తు సంస్థతో స్వతంత్ర విచారణకు ఆదేశించాలని ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈ సమస్య కోట్లాది మంది భక్తుల నమ్మకం, విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొంటూ.. రామాలయానికి చెందిన విరాళాల నిధులలో అక్రమాలు, దుర్వినియోగం లేదా నిధులు మాయమయినట్లు వస్తున్న ఇటీవలి నివేదికలు దేశవిదేశాల్లోని భక్తులలో ఆందోళన కలిగించాయని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఇందులో గుర్తు చేశారు. అయినప్పటికీ, అధికారికంగా క్రిమినల్ విచారణ ఎఫ్ఐఆర్ నమోదు కాకపోవడం వల్ల, ఈ విషయమై వ్యవస్థ స్పందించిన తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని వాదించారు. కేవలం సిట్ దర్యాప్తు మాత్రమే ఈ వ్యవహారంలో సరిపోదని ఆ వినతి పత్రంలో వాదించారు.

**NSD**

-------------------------------

**JEWAR FLIGHT OPERATIONS**

ఉత్తరప్రదేశ్‌లోని జేవార్‌లో గల నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం ఈ రోజు నుండి తన వాణిజ్య విమాన సర్వీసులను ప్రారంభించింది. ఇది దేశీయ పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కనెక్టివిటీని బలోపేతం చేయడానికి ప్రపంచ స్థాయి విమానయాన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కన్న కలలకు, వారి దూరదృష్టికి ఈ విమానాశ్రయమే నిదర్శనమని కొనియాడారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఈ ప్రాజెక్టు విజయవంతంగా అమలు చేయబడిందని ఆయన పేర్కొన్నారు.

**NSD**

-------------------------------

## NEET UG

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'నీట్ యూజీ' పునర్-పరీక్ష (రీ-ఎగ్జామినేషన్) అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులను ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్ neet.nta.nic.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ పునర్-పరీక్ష ఈ నెల 21వ తేదీన మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు జరగనుంది.

**NSD**

-------------------------------

## IMD-WEATHER

రాబోయే ఆరు నుండి ఏడు రోజులలో ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం మేఘాలయ ప్రాంతాలలో అక్కడక్కడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ రోజు ఈశాన్య భారతదేశం పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయి. రాబోయే నాలుగు నుండి ఐదు రోజుల్లో నైరుతి రుతుపవనాలు మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్ దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లలోని కొన్ని ప్రాంతాలకు మరింత ముందుకు సాగడానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------------

## DAY FIFA WORLD CUP 2026

ఫీఫా ప్రపంచకప్ 2026లో భాగంగా ఈ రోజు మెక్సికోలోని మోంటెర్రే స్టేడియంలో జరిగిన గ్రూప్-ఎఫ్ మ్యాచ్‌లో ట్యునీషియాపై స్వీడన్ 5-1 తేడాతో ఘన విజయం సాధించింది. ఈ రోజు

జరగనున్న మరో మ్యాచ్‌లో, అమెరికాలోని అట్లాంటా స్టేడియంలో గ్రూప్-హెచ్ పోటీలో స్పెయిన్ జట్టు కేప్ వర్దేతో తలపడనుంది.

**NSD**

------------------------------

**WOMENS T20 WC CRICKET**

గత రాత్రి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గ్రూప్-ఎ తొలి మ్యాచ్‌లో భారత్ 64 పరుగుల తేడాతో సాంప్రదాయ ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, పాకిస్తాన్‌కు 171 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం లక్ష్య చేధనలో పాకిస్తాన్ జట్టు 17 ఓవర్లలో 106 పరుగులకే ఆలౌట్ అయింది.

**NSD**

------------------------------

**TAPAN:JATIN** **DP-II**
**15.06.2026**

**G7 SUMMIT (WITH V/C)**

The French city of Evian is all set to host the 52nd G7 Summit beginning today. The meeting is getting underway with a significant positive development, as the US and Iran have finalised a deal to end their 107-day war and reopened the Strait of Hormuz, the narrow waterway used to ferry one-fifth of global oil supplies. Leaders of G7 countries, including France, the United Kingdom, Germany and Italy, have welcomed the development. In a joint statement, the leaders of France, the United Kingdom, Germany and Italy said that the urgent reopening of the Strait of Hormuz with unconditional and unrestricted freedom of navigation is essential.

Meanwhile, Evian, along with Geneva and the Lake Geneva region, has been transformed into a virtual security fortress for the G7 Summit, which will continue till Wednesday. The entire area around the summit venue has been divided into Red and Blue Zones, with entry being

regulated through QR-code-based access. French President Emmanuel Macron will formally welcome leaders of the G7 countries which include the United States, the United Kingdom, Canada, Germany, Italy and Japan, along with the Presidents of the European Council and the European Commission later today. India, Brazil, South Korea, Kenya and Egypt have been invited to the summit as the partner countries. Ukraine, Qatar and United Arab Emirates have also been invited for the summit. A report...

**[V/C- ANKIT]**

**The G7 Summit under the French Presidency has chosen some key priorities for the current year. In broader terms, these include reducing excessive macroeconomic imbalances, fostering shared growth and renewing international partnerships. Discussions are also expected on strengthening the resilience of critical and mineral value chains, protecting minors online, and settling major geopolitical crises. Prime Minister Narendra Modi will arrive in Evian tomorrow to participate in the Summit. The Prime Minister is visiting the French city at the invitation of French President Emmanuel Macron. The visit holds immense significance, providing Prime Minister Narendra Modi a crucial platform to engage with world leaders on issues vital not just to India, but to the entire Global South. Notably, this marks India's thirteenth participation at the G7 Summit and the Prime Minister's seventh consecutive participation.India's regular participation at the G7 Summits reflects the increasing recognition of New Delhi's role and contributions in addressing global challenges related to peace, security, development and environmental sustainability.Ankit Kumar, Akashvani News, Evian, France.**

**<><><>ANKIT KUMAR/EVIAN, FRANCE/1149.**

**SHUKLA DP-1 15.06.2026**

**JEWAR FLIGHT OPERATIONS**

Noida International Airport at Jewar in Uttar Pradesh today commenced commercial flight operations, marking a significant milestone in the country's civil aviation sector. Addressing the inaugural function,

Union Civil Aviation Minister Kinjarapu Rammohan Naidu said the airport is a result of the vision of Prime Minister Narendra Modi to strengthen connectivity and develop world-class aviation infrastructure across the country. He said the project has been implemented under the leadership of Uttar Pradesh Chief Minister Yogi Adityanath. He said the inaugural commercial flight carried farmers who had donated land for the project as a gesture of gratitude and recognition of their contribution. Highlighting the growth of the aviation sector, the Minister said the number of airports in the country has increased from 74 in 2014 to 165 at present. He added that investments exceeding one lakh forty thousand crore rupees have been made in airport infrastructure over the past decade.

**AKSHIT/WHATSAPP/0816 HRS**

**TAPAN DP-I**
**15.06.2026**
**SITHARAMAN-FOOD GRAINS**

Union Finance Minister Nirmala Sitharaman has said that the country has adequate buffer stock of foodgrains and there will be no food shortage despite the impact of El Nino conditions. Speaking at the Mindmine Summit in New Delhi today, the Finance Minister stated that the Southwest Monsoon rainfall this year is expected to be below normal. She said, sufficient quantity of fertilizers is available for the Kharif crop season. Ms Sitharaman further informed that the supply of fertilizers for the upcoming Rabi season will commence from November this year.

**( S/B- NIRMALA SITHRAMAN IN GNR MAIL)**

**ANAND/1126 HRS**

**TAPAN DP-I 15.06.2026**
**SC-RAM MANDIR DONATIONS**

A representation has been submitted before the Supreme Court seeking directions for the registration of an FIR and a court-monitored investigation into allegations of misappropriation of donations and offerings made at the Shri Ram Janmabhoomi Temple in Ayodhya. The representation was addressed to Chief Justice of India Surya Kant and filed by Advocate-on-Record Anoop Prakash Awasthi. It urged the apex court to

order an independent probe by a premier investigating agency such as the Central Bureau of Investigation (CBI) under the direct supervision of the Supreme Court.

Stating that the issue concerns the faith and confidence of millions of devotees, the representation said recent reports of alleged irregularities, misappropriation, or disappearance of donation funds linked to the Ram Temple have caused concern among devotees in India and abroad. It noted that the Uttar Pradesh government has constituted a Special Investigation Team (SIT). However, it argued that the absence of a formal criminal investigation and FIR has raised questions about the institutional response to the matter.

The representation contended that the SIT, by itself, is inadequate. It said a large section of devotees may continue to harbour doubts about the independence of the inquiry unless it is conducted under the supervision of a Constitutional court.

Seeking judicial intervention, the representation urged the Supreme Court to direct a CBI investigation under its monitoring. It also sought the creation of a mechanism to preserve and protect donated funds and called for an examination of all aspects relating to the collection, accounting, custody, management, and disbursement of donations received by the temple.

**NEELAM/IANS/1206 HRS**

**NEET UG**

The National Testing Agency (NTA) has released the admit cards for the NEET UG re-examination for admission to undergraduate medical education. Candidates can download their admit cards from NTA's official website, neet.nta.nic.in. The Re-examination is scheduled to be held on 21st of this month, from 2 PM to 5:15 PM.

**PM – Slovakia**

Prime Minister Narendra Modi will hold talks with his Slovak counterpart Robert Fico in Bratislava, the capital of Slovakia today.He will also meet

Slovak President Peter Pellegrini. Prime Minister Modi arrived in Bratislava last night on a two-day official visit to Slovakia, after completing the first leg of his visit to Nice in France. Mr Modi said that this visit provides an opportunity to deepen India-Slovakia relations and explore new avenues of cooperation between the two countries. In a social media post, Mr Modi also said that he is looking forward to productive meetings with Slovakia's President Peter Pellegrini and Prime Minister Robert Fico. This is the first-ever visit by an Indian Prime Minister to Slovakia since its Independence in 1993. The visit by Mr Modi follows President Droupadi Murmu's State Visit to Slovakia in April last year and Slovak President Peter Pellegrini's visit to India for the AI Impact Summit in February this year. The visit reaffirm India's commitment towards strengthening its bilateral relationship with Slovakia in various sectors, including trade, investment, automobile and railway manufacturing. Our correspondent reports that upon his arrival in Bratislava, Mr Modi was given a warm welcome and accorded a traditional Slovak hospitality. "Prime Minister Narendra Modi was received by Slovak Foreign Minister Juraj Blanár upon his arrival in Bratislava last night. The Prime Minister arrived in the Slovak capital on the first ever visit by an Indian Prime Minister to the Slovak Republic. Members of the Indian diaspora gathered in Bratislava welcomed him with slogans upon his arrival. Slovak musicians of the Lúčnica Ensemble performed Vande Mataram on the Prime Minister's arrival. Shri Narendra Modi will be accorded a ceremonial welcome today.

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast isolated heavy to very heavy rainfall over Sub-Himalayan West Bengal, Sikkim, Arunachal Pradesh and Assam, Meghalaya during next six to seven days. According to IMD, parts of North East India and West Bengal will witness heavy rainfall today.IMD said that conditions are favourable for further advance of southwest monsoon into more parts of Maharashtra, some parts of Karnataka, Telangana, Andhra Pradesh, West Bengal, Odisha, Jharkhand, Bihar and South Chhattisgarh during next four to five days.

The Weather Agency has issued an orange colour warning for thundersquall conditions over Rajasthan, East Uttar Pradesh, Odisha and West Madhya Pradesh today. The Met Department further predicted

thunderstorm accompanied by lightning and gusty winds over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradeh and Uttarakhand today. Similar weather conditions are expected over Bihar, Jammu and Kashmir, Jharkhand, Madhya Maharashtra, Tamil Nadu Puducherry, Karaikal, and Andaman and Nicobar Islands.

**FIFA WORLD CUP**

Germany thrashed debutants Curacao 7-1 in their FIFA World Cup 2026 campaign opener in Houston yesterday. Japan and the Netherlands played out an exciting 2-2 draw in their Group F opener match at Dallas Stadium, Texas.Today, Tunisia and Sweden will square off in Group F match at the Monterrey Stadium in Mexico. It is scheduled to kick off at 7:30 a.m. IST (Indian Standard Time). In other event for today, Spain will play against Cabo Verde in their Group H match at the Atlanta Stadium in the United States. The game will start at 9:30 PM IST.

**WOMENS T20 WC CRICKET**

In ICC Women's T20 World Cup opener, India defeated Pakistan by 64 runs in Group A match at Edgbaston in Birmingham last night. India set a target of 171 runs for arch rivals Pakistan. In reply Pakistan were all out with 106 runs in 17 overs.